క్లుప్తంగా

ఏటిగట్టును పరిశీలించిన కలెక్టర్ మహేష్‌కుమార్



సుందరపల్లి వద్ద ఏటిగట్టును పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

కె.గంగవరం: మండల పరిధిలోని కూళ్ల నుంచి సుందరపల్లి వరకు ఉన్న ఏటిగట్టును సోమవారం కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పరిశీలించారు. సుందరపల్లి గ్రామంలో సావరం వద్ద బలహీనంగా ఉన్న గట్టును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వెంటనే గట్టు పటిష్టతకు శాశ్వత ప్రాతిపదికన పనులను చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం కారణంగా వరదల వచ్చే అవకాశం ఉందని బలహీనంగా ఉన్న చోట్ల గట్టును పటిష్టం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రామచంద్రపురం ఆర్డీఓ సుధాసాగర్, స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా చౌదరి



జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చౌదరి

కె.గంగవరం: జిల్లా రైస్‌మిల్లర్స్ అసోషియోషన్ అధ్యక్షుడిగా మండల పరిధిలోని యండగండి గ్రామానికి చెందిన చుండ్రు వీరవెంకటసత్య సుబ్బారావు(చౌదరి) ఎన్నికయ్యారు. చౌదరి ఎన్నికవ్వడంపై మండల టీడీపీ నాయకులు, పామర్రు గ్రామానికి చెందిన మరివాడ సూరిబాబు, మాటూరి నాని, దేవరపల్లి బుల్లి తదితరులు సుభాకాంక్షలు తెలిపారు.

వంతెనకు మరమ్మతులు చేపట్టాలి



శిథిలావస్థలో ఉన్న వంతెన

కాజులూరు: స్థానిక ఆత్రేయ గోదావరిపై శిథిలావస్థలో ఉన్న వంతెనకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలోని ఏజీకే పేట నుంచి లింక్ రోడ్ మీదుగా టేకి డ్రైన్‌పై పంటిదాటి పల్లిపాలెం, కోలంక తదితర గ్రామాలకు వెళ్లేందుకు వీలుగా సుమారు 25ఏళ్ల క్రితం అధికారులు కాలిబాట వంతెనను నిర్మించారు. నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణ లోపం కారణంగా కొద్ది రోజులకే శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు విరిగిపోయి, వంతెన క్రింది భాగంలో పెచ్చులూడిపడుతున్నాయి. సైకిల్, మోటారుసైకిల్ వంటి వాహనాలు ప్రయాణించాలంటే భయపడాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వంతెనకు మరామత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

త్యాగానికి సంకేతం మొహర్రం



అంగర పీర్ల పంజాలో అలంకరించిన పీర్లు

కపిలేశ్వరపురం: ప్రవక్త మనుమడు హజరత్ ఇమామ్ హుస్సేన్ తన ప్రాణత్యాగంతో విశ్వజనుల శాంతియుత సహజీవనానికి శ్రీకారం చుట్టిన మాసం మొహర్రం అని మండలంలోని అంగరలో పీర్ల పండుగలో పాల్గొన్న వక్తలన్నారు. గ్రామంలోని పీర్ల పంజాలో సోమవారం మొహర్రం ప్రార్థనలో షేక్ వలీ మాట్లాడుతూ ఇస్లాం క్యాలెండర్‌లో మొదటి మాసం మొహర్రం అన్నారు. పది రోజుల పాటు వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు. పీర్ల పంజాలో నిర్వహించిన మొహర్రం కార్యక్రమంలో అంగర, తదితర గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

గొల్లపుంత కాలనీలో ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట: స్థానిక గొల్లపుంత కాలనీలో సోమవారం ఉచిత కంటి, సాధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, ఈ శిబిరాన్ని ప్రారంభించారు. రాజమహేంద్రవరం డెల్టా ఆసుపత్రి వైద్యులు శిబిరంలో వైద్య సేవలు అందించారు. నేత్ర, సాధారణ రోగులు 200 మందికి పైగా వైద్య సేవలు పొందినట్టు నిర్వాహకులు, క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇశ్రాయేల్ రాజు తెలిపారు. కార్యక్రమంలో మెడింటి సూర్యప్రకాశరావు, మందపల్లి దొరబాబు, టేకి వెంకటరమణ, ఇండుగమిల్లి ప్రసాద్, దొంతంశెట్టి మల్లేశ్వరరావు, పెనుబోతుల సత్తిబాబు, పేరూరి ఏసుబాబు, చింతాకుల శ్రీను పాల్గొన్నారు.



రాయవరంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ వెంకటరమణ, సుబ్బరామారెడ్డి తదితరులు



కేదారిలంకలో వైఎస్ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మండపేటలో కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు

వైఎస్ చిరస్మరణీయుడు

- మున్సిపల్ చైర్‌పర్సన్ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు
- ఘనంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి



హసన్‌బాదలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ బోస్



జగన్నాథగిరిలో పాఠశాల విద్యార్థులకు పండ్లు, పలకలు, పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యప్రకాశ్



కె.గంగవరం బీసీ కాలనీలో కేక్ కట్ చేస్తున్న సూర్యప్రకాష్ తదితర అభిమానులు



గొల్లపాలెంలో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు



ద్రాక్షారామలో జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరావుకు కేక్ తినిపిస్తున్న సూర్యప్రకాశ్

మండపేట: సూర్యచంద్రులు ఉన్నంత కాలం ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో మహా నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గుర్తుండి పోతారని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ నేతలు రెడ్డి రాధాకృష్ణ, వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి పేర్కొన్నారు. వైఎస్సార్ 75వ జయంతిని సోమవారం మండపేట పట్టణంలోను, మండలంలోని 12 గ్రామాల్లోనూ ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని రాజారత్న సెంటర్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో దుర్గారాణి, పట్టాభి, రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అక్కడే కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగుజాడల్లోనే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నడుస్తూ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, పెంకే గంగాధరం, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూరల్ మండలంలో..

మండలంలోని ఏడిద గ్రామంలో వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు పలివెల సుధాకర్ ఆధ్వర్యంలో వైఎస్ జయంతి నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కుడుపూడి భవాని, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు (నాగబాబు) ముఖ్య అతిథులుగా హాజరై ఏడిద సెంటర్‌లోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేశవరం గ్రామంలో రెండు చోట్ల వైఎస్ జయంతిని నిర్వహించారు. ఎస్సీ కాలనీలో వున్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో ఏడిద ఉప సర్పంచ్ చంద్ర శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు పట్నాల నాగబాబు, సొసైటీ మాజీ అధ్యక్షుడు రామిశెట్టి శ్రీహరి, తుపాకుల ప్రసన్నకుమార్, బందెల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ శేఖరుడికి నివాళి

రాయవరం: అపర భగీరథుడు..ఆరోగ్య ప్రదాత.. సంక్షేమ శేఖరుడు.. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డికి మండలంలో గ్రామగ్రామానా వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు సోమవారం నీరాజనాలు పలికారు. స్థానిక వైఎస్సార్ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు తమలంపూడి గంగాధరరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుక నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టరు తేతల సుబ్బరామారెడ్డి, ఎంపీపీ నౌడు వెంకరటమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పీజే సుధాకర్, ఆ పార్టీ నేతలు పడాల కమలారెడ్డి, మంతెన అచ్యుతరామరాజు తదితరులు కేక్ కట్ చేసి, వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పసలపూడిలో జెడ్పీటీసీ సభ్యురాలు నల్లమిల్లి మంగతాయారు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, సర్పంచ్ కడలి పద్మావతి, ఉప సర్పంచ్ పోతంశెట్టి సాయిరామ్మోహన్ రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు చింతా రామ్మోహన్ రెడ్డి, పార్టీ నేతలు మల్లిడి రామారెడ్డి, పోతంశెట్టి సత్తిబాబు తదితరులు వైఎస్ విగ్రహాలకు నివాళులర్పించారు. మాచవరంలో వైఎస్ విగ్రహం వద్ద సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, ఉప సర్పంచ్ పడాల వసంత్‌కుమార్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పలివెల శోభన, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లిడి రామారెడ్డి, పార్టీ నేతలు తమలంపూడి సత్యనారాయణరెడ్డి తదితరులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. వి.సావరంలో సర్పంచ్ కాకి కృష్ణవేణి, ఉప సర్పంచ్ వెలగల సత్యనారాయణరెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గుత్తుల సత్యనారాయణ, పార్టీ నేత కాకి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జయంతి వేడుక నిర్వహించారు. సోమేశ్వరంలో భూమంచిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహింఇన జయంతి వేడుకల్లో సర్పంచ్ ఆరిఫ్, ఎంపీటీసీ సభ్యుడు కాళ్ల అప్పారావు, వైఎస్సార్ సీపీ నేత గరగ కామరాజు, గుత్తి భద్రరావు, లక్ష్మణరెడ్డి, పులగం శ్రీనివాసరెడ్డి, గుత్తుల అమ్మిరాజు, ఇనకోట ప్రకాష్ తదితరులు వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు.

కపిలేశ్వరపురం: చెదరని చిరునవ్వుతో నిత్యం పేదల కోసం శ్రమించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని ఆయన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వక్తలన్నారు. మండలంలోని 19 గ్రామాల్లో సోమవారం వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. తాతపూడి, కపిలేశ్వరపురం, అంగర, పడమర ఖండ్రిక, వెదురుమూడి, వల్లూరు, నల్లూరు, నిడసనమెట్ట, వడ్లమూరు, అచ్యుతాపురం, కాలేరు, నల్లూరు, టేకి, మాచర, కోరుమిల్లి, నాగుల చెరువు, వాకతిప్ప, అద్దంకివారిలంక, కేదారిలంక గ్రామాల్లో సందడి నెలకొంది.

కార్యక్రమాల్లో సర్పంచులు వీధి వెంకటరెడ్డి, వాసా కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి సోనియా, అడ్డాల శ్రీనివాస్, యర్రంశెట్టి నాగేశ్వరరావు, మేడిశెట్టి దుర్గారావు, నాయకులు పుట్టా కృష్ణమూర్తి, మేడిశెట్టి దుర్గారావు, పసలపూడి శ్రీనివాస్, వంగా శ్రీనివాస్, పాలింగి శ్రీనివాస్, కృష్ణ కిశోర్, కట్టా మురళి, పోలిశెట్టి గణేష్, కవల శ్రీను పాల్గొన్నారు.

ద్రాక్షారామలో..

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామ ప్రధాన రహదారిలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ శాకా బాబీ, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అహ్మద్ ఆలీషా(బాబ్జీ), ఎంపీటీసీలు నున్న సత్యవతి, నురుకుర్తి శ్రీరామకృష్ణ, బళ్ల సుధాకర్, సర్పంచులు యల్లమిల్లి సతీష్‌కుమారి, అనిశెట్టి రామకృష్ణ, అంబటి తుకారం, ఉప సర్పంచ్‌లు పెన్నాడ బుచ్చిరాజు, వల్లు శివ, ద్రాక్షారామ వార్డు సభ్యులతో కలసి కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసంశెట్టి శ్యామ్, నున్న కల్యాణ్, పెమ్మిరెడ్డి మురళీకృష్ణ, దడాల రవికుమార్, దేగల వెంకటరమణ, గౌస్, సాధక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల మనస్సులో వైఎస్సార్‌కు సుస్థిర స్థానం

కాజులూరు: మండల గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. గ్రామాల్లోని వాడవాడల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గొల్లపాలెంలోని కాజులూరు జంక్షన్‌లో జరిగిన వేడుకలలో పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సూర్యప్రకాశ్ పాల్గొని కేక్ కట్ చేశారు, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జగన్నాథగిరి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పండ్లు, పలకలు, పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. మండలంలోని మొగలిపాలెం, తణుకువాడ, ఆర్యావటం, పెనుమళ్ళ, చేదువాడ, దుగ్గుదుర్రు, కాజులూరు, కుయ్యేరు, కోలంక, పల్లిపాలెం తదితర గ్రామాలలోనూ వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాలలో జెడ్పీటీసీ వసుం వెంకటసుబ్బారావు, ఎంపీపీ మాత భారతి, మురళి, పార్టీ నాయకులు పోతురాజు బాబురావు, జొన్నకూటి వెంకటేశ్వర్రావు, నెల్లి బ్రహ్మాజి, పితాని సుబ్రహ్మణ్యం, డాక్టర్ సత్తి శ్రీరామారెడ్డి, యాళ్ళ సత్తిబాబు, లక్ష్మణరావు, లోవరాజు, ఉంగరాల శివ, పెంకే వెంకటరమణ తదితర్లు పాల్గొన్నారు.

కె.గంగవరంలో..

కె.గంగవరం: స్థానిక వైఎస్సార్ కాలనీలో దివంగత నేత రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రామచంద్రపురం ఇన్‌చార్జి పిల్లి సూర్యప్రకాష్, మాజీ ఎంపీపీ పెట్టా శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పండు గోవిందరాజు, బీసీ నాయకులు పంపన సుబ్బారావు తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ పంపన నాగమణి, సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, కాపు నాయకులు అడపా నారాయణస్వామి, యువజన నాయకులు జుత్తక శ్యాంప్రసాద్, దళిత నాయకులు బత్తుల అప్పారావు, ఎంపీటీసీలు జిలెల్ల బాలు, కోట సత్తిబాబు, నాయకులు ఈదర రమేష్, నరాల శ్రీను, కోటి వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎంపీ బోస్ నివాళి

రామచంద్రపురం రూరల్: మహానేత రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని స్వగ్రామం హసన్‌బాదలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ తన కుమారుడు వైఎస్సార్ సీపీ రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్, స్థానిక నాయకులతో కలసి వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు.

సంక్షేమ సారథి వైఎస్సార్

రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్



రామచంద్రపురం పట్టణంలో వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న సూర్యప్రకాశ్ తదితరులు

రామచంద్రపురం: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి, రైతు బాంధవుడిగా, సంక్షేమ సారథిగా ప్రజల గుండెల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సిరస్థాయిగా నిలిచి పోయారని వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని రామచంద్రపురం నియోజకవర్గంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎంపీ బోస్, ఆయన తనయుడు సూర్యప్రకాశ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పార్టీ నేతలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బోస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మదిలో వైఎస్ఆర్ చెరగని ముద్రవేశారన్నారు. సంక్షేమమే ధ్యేయంగా పాలించిన రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగించారన్నారు. నిత్యం ప్రజల సంక్షేమం కోసమే పరితపించే జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు ప్రజలకు అండగ ఉంటారన్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ అంబటి భవానీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమూరి శివాజీ, మాజీ జట్పీటీసీ సభ్యుడు ఇంత సంతోషం, వైఎస్ఆర్ సీపీ పట్టణ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, నాయకులు పెంటపాటి శ్రీను, మున్సిపల్ కౌన్సిలర్‌లు, ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తుల పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



ఆర్డీవో సుధాసాగర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిద్ధూ తదితరులు

రామచంద్రపురం: పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని, విద్యా సంస్థల్లో దోపిడీని అరికట్టాలని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రామచంద్రపురం ఆర్‌డీఈఓ ఎస్.సుధాసాగర్‌కు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ సోమవారం మీకోసం కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధూ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ , కార్పోరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని. పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, షూలు అమ్ముతూ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. నూతన ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఆర్డీవో, రామచంద్రపురం డివిజన్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌కి వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు కె.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

రాజోలు: విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన వసరమని ఎంపీడీఓ ఎస్.బాలాజీ అన్నారు. సోమవారం నారాయణ స్కూల్ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రంపై సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రిన్సిపాల్ ఉదయ భాస్కర విశ్వనాథం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంపీడీఓ బాలాజీ మొక్కలు పంపిణీ చేశారు. కాలుష్య నిర్మూలనలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ నల్లి మనోహరం, కో–ఆర్డినేటర్ గోపి, నవీన్, అకాడమిక్ డీన్ రాంబాబు, మదన్, ఏఓ తోరం దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని హెచ్‌ఎం సునీత అన్నారు. సోమవారం ఎక్ పేడ్ మా కే నామ్(తల్లి పేరు మీద ఒక మొక్క) ప్రధాన మంత్రి కార్యక్రమంలో భాగంగా రావులపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు చేత మొక్కలు నాటించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సునీత మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోకపోతే భవిష్యత్తులో ఆక్సిజన్ కొనుకోవాల్సి వస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటాలఅన్నారు.

వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారుల తనిఖీలు



సోమేశ్వరంలో ఎరువులు, పురుగు మందుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

రాయవరం: మండలంలోని సోమేశ్వరంలో ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారుల బృందం సోమవారం తనిఖీలు నిర్వహించింది. శ్రీకాకుళం జిల్లా పలాస సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎల్‌వీ మధు, విజిలెన్స్ సీఐ శ్రీలక్ష్మాజీతో కూడిన బృందం ఈ తనిఖీలు చేపట్టాయి. తనిఖీల సందర్భంగా ఎరువులు, పురుగు మందుల దుకాణాల లైసెన్స్‌లు, స్టాక్ రిజిష్టర్‌లు, బిల్ బుక్స్, ఎరువులు, పురుగుమందుల గోదాం స్టాక్స్‌ను విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. గ్రామంలోని వెంకట సుధీర్ ఏజెన్సీస్ షాపులో నిర్వహిస్తున్న రికార్డుకు, స్టాక్‌కు మధ్య వ్యత్యాసం ఉండడంతో రూ.60 వేల విలువైన రెండు టన్నుల పొటాష్ అమ్మకాలను నిలుపుదల చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల్లో ఏవో కొప్పిశెట్టి ప్రభాకర్, అమలాపురం పీఏ టు ఏడీఏ కె.సునీత పాల్గొన్నారు.

శిల్పి వుడయార్‌కు విశిష్ట ప్రతిభా పురస్కారం

కొత్తపేట: ప్రముఖ అంతర్జాతీయ శిల్పి డాక్టర్ డి.రాజ్ కుమార్ వుడయార్‌కు శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారు విశిష్ట ప్రతిభా పురస్కారం అందజేశారు. శాలివాహన సంఘ పితామహుడు వరకవి సిద్దప్ప జయంతి సందర్భంగా హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం పబ్లిక్ గార్డెన్స్ ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన ప్రముఖులను విశిష్ట ప్రతిభా పురస్కారంతో సత్కరించారు. శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ శిల్పిగా ఖ్యాతి ఘడించిన కొత్తపేటకు చెందిన డాక్టర్ రాజ్‌కుమార్ వుడయార్‌ను జాతీయ ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్‌ను కళాసాహితి అధ్యక్ష, కార్యదర్శులు పెన్మెత్స హరిహరదేవకరాజు, జి.సుబ్బారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నంబూరి రెడ్డియ్య, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు, నటరాజ కళాసమితి అధ్యక్షుడు నల్లా సత్యనారాయణ మూర్తి, కొమారిపాటి ఏసు వెంకటప్రసాద్ తదితరులు అభినందించారు.

పేదల పెన్నిధి వైఎస్సార్



తోటపేటలో కేక్ కట్ చేస్తున్న సూర్యప్రకాశ్, పీవీవీ సత్యనారాయణ తదితరులు

రామచంద్రపురం రూరల్: పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని గామీణ వైద్యుడు పీవీవీ సత్యనారాయణ అన్నారు. తోటపేటలో ఆయన ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఏపీఐసీపీ మాజీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఇంత సంతోషంలతో కలసి ఆయన మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కోట వాసుదేవ, మేడిశెట్టి శ్రీను, కోట వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.